


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



ఆదివారం 20 జూలై 2025 6 పేజీలు


### బాలుర గురుకుల

# విద్యార్థి ఆత్మహత్య..

## - అలుముకున్న విషాద ఛాయలు

## - కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లాలో శనివారం దారుణ సంఘటన చోటు చేసుకుంది. దీంతో గురుకుల కళాశాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి .ఆర్మూర్ మున్సిపల్ శివారు పిప్రి గ్రామ పరిధిలో గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో చదువుతున్న ఇంటర్ సెకండియర్ విద్యార్థి సంతోష్ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన గడ్డం సంతోష్ వేల్పూర్ సాంఘిక సంక్షేమ బాలుర (మిగతా 2లో)





### పేద ప్రజల సంక్షేమమే

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం


## - ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

## - నూతన రేషన్ కార్డుల పంపిణీ

## - రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

**సూర్య నిజాంసాగర్**

రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ం లక్ష్యమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు అన్నారు శనివారం బిచ్కుంద మండల కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన లబ్దిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రవ ంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను అర్హత (మిగతా 2లో)




### ఆదాయ వనరుల పెంపుపై

# స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

## -రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

## -ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో సమీక్ష

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొ ందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్న ప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటు ందని అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యా లయాల సము దాయం కాన్ఫరెన్స్ హాల్‌లో శని వారం ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారు లతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు (మిగతా 2లో)



# బస్సు,లారీ "ఢీ"



## - పలువురికి గాయాలు

**సూర్య,లింగంపేట్**

బస్సు,లారీ ఢీకొన్న ఘటన లింగం పేట్ మండలంలోని కేకేవై రహ దారిపై చోటుచేసుకుంది. స్థాని కులు తెలిపిన వివరాలు ఈ విధం గా ఉన్నాయి ఎల్లారెడ్డి నుండి కామారెడ్డికి (మిగతా 2లో)


## సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ.. తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొంది ప్రజాదరణ పొందుతున్న నేటి దినపత్రిక సూర్యకు

19వ వార్షికోత్సవ

శుభాకాంక్షలు

సూర్య

J. రాజేందర్

సూర్య రిపోర్టర్ , నసురుల్లాబాద్



# బాలుర గురుకుల విద్యార్థి ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

గురుకుల కళాశాలలో గత ఏడాది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో బై.పి.సి గ్రూప్లో అడ్మిషన్ తీసుకొని పూర్తి చేశాడు. ప్రస్తుతం ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు. అయితే వేల్పూర్ మండల కేంద్రంలో స్థల సేకరణ సమస్యతో ఈ గురుకుల కళాశాలను ఆర్మూర్ లోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో కొనసాగిస్తున్నారు. కాగా శనివారం ఉదయం 6:30 గంటల సమయంలో కళాశాలలో వాకింగ్, రన్నింగ్, ఎక్సర్సైజ్ లను పూర్తి చేశాడు. గ్రౌండ్ నుంచి ఫ్రెష్అప్ కావడానికి తిరిగే తమ గదిలోకి వెళ్లిన సంతోష్ టవల్ తీసుకొని వెనుక వైపు ఉన్న కాంపౌండ్ వాల్ దూకి బయటకు వెళ్లినట్లు తెలిసింది. కళాశాల సమీపంలో ఉన్న ఒక చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమీపంలో ఉన్న ఎస్టీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు గమనించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో అధికారులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అందరితో కలుపుగోలుతనంగా ఉంటూ తమతో కలిసి ఉన్న తోటి విద్యార్థి మృతి చెందడం పట్ల పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గురుకుల పాఠశాల కళాశాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుని తల్లి ఇద్దరు అన్నయ్యలు ఉన్నారు. తండ్రి సంవత్సరం క్రితం మృతి చెందాడు. కాగా విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం వెనుక ఉన్న కారణాలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి తగు న్యాయం జరిపించాలని డిమాండ్ చేశారు. కళాశాలలోని అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. కళాశాలలో పూర్తిస్థాయి వసతులు కల్పిస్తే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని పలువురు సూచించారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న ప్రతి పేద కుటుంబానికి అందుతాయి అన్నారు. పేద ప్రజలకు కడుపు నిండా అన్నం పెట్టాలనే గొప్ప సంకల్పంతో ప్రజా ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు.గత ప్రభుత్వంలో పది సంవత్సరాలపాటు రేషన్ కార్డులను ఇవ్వలేద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికాం౦లోకి రాగానే ప్రతి ఒక్క పేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని సంకల్పంతో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం పేదవాడి పదేళ్ల ఎదురు చూపులు నేడు ప్రజా ప్రభుత్వంలో ఫలించాయని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ప్రజల సంక్షేమం కోసమే పాటు పడుతుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 5.61 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసి, 3.10 కోట్ల మందికి ఆహార భద్రత కల్పించామన్నారు. ఒక్కొక్కరికి ఆరు కేజీల ఉచిత సన్నబియ్యం అందిస్తుండడంతో పేదలందరూ కడుపు నిండా అన్నం తింటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. సన్నబియ్యం పంపిణీతో రాష్ట్రంలో రేషన్ షాపులు సరికొత్త సందడి సంతరించుకున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారన్నారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వకపోగా, ఉన్న రేషన్ కార్డులను తొలగించడంతో పేద ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు..రేషన్ కార్డు అంటే ఆహార భద్రతే కాదు,అది పేదవాడి ఆత్మ గౌరవ మన్నారు. నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసి, సన్నబియ్యం అందిస్తూ ప్రజా ప్రభుత్వం పేదవాడి ఆత్మగౌరవాన్ని మరింత పెంచిందని హర్షం వ్యక్తం చేశారు.అర్హత కలిగి ఉండి ఇంకా రేషన్ కార్డులు రాని వారు ఎవరైనా ఉన్నా, రేషన్ కార్డులలో మార్పులు చేర్పులు చేసుకోవాలన్నా తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలకు సూచించారు.రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని ఇంతటితో ఆగిపోలేదని, ఎవరూ ఆందోళన చెందొద్దని తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో బాన్సు వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, లతోపాటు జుక్కల్ నియోజకవర్గం లోని గ్రామాల నుండి వచ్చిన లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎం.రమేష్, సంకె పల్లి సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజ య్య సమీక్ష నిర్వహించారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు టి.వినయ్ కృష్ణారెడ్డి, ఆశిష్ సంగ్వాన్ లు ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరిం చారు. మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీ లలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపం లో సమకూరు తున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాల ను పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా వివరిం చారు. స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ద్వారా విడుదల అయిన నిధులు, వాటి వెచ్చింపు వివరాలను గణాంకాల ద్వారా వెల్లడి ంచారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు. ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని అన్నారు.వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వెల్లడించారు. సమీక్షా సమావేశంలో. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, చందర్ రాథోడ్, నిజామాబాద్ ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లు, జెడ్పీ సీఈఓలు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కాగా, ఉమ్మడి జిల్లా సమీక్షకు హాజరైన రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు టి.వినయ్ కృష్ణారెడ్డి, ఆశిష్ సంగ్వాన్, నిజామాబాద్ సీ.పీ సాయి చైతన్య తదితరులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.




# కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు ఈ- సమన్స్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ యందు కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లకు " ఈ - సమాన్స్ " శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న నిజామా బాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లను ఉద్దేశించి మాట్లాడుతూ "ఈ - సమాన్స్ నిర్వహణపై పోలీస్ సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని పోలీస్ కమిషనర్ గారు ఆదేశించారు. ప్రతి కేసులో సంబంధిత వ్యక్తులకు సమయానుగుణంగా ఈ - సమా న్స్ జారీ చేయాలి. పారదర్శకత, మరియు వేగవంతమైన సేవలకై టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగి ంచాలన్నారు. సంబంధిత డిజిటల్ ప్లాట్ ఫామ్లను వాడడంలో శిక్షణ తీసుకుని , ప్రతి ఆదేశాన్ని రికార్డు చేయాలని సూచించారు." సంబంధిత అన్ని కోర్టుల నుండి సమన్సు జారీ చేసిన వాటిని అట్టి సమాన్స్ లను పోలీస్ స్టేషన్లో వారు డౌన్లోడ్ చేసుకుని ఆ సమాన్స్ ను వాటిని త్వరితగతిన సర్వ్ చేయాలి అని తెలియజేయడం జరిగింది.ఈ శిక్షణను సిబ్బంది సద్వినియోగపరుచుకొని శిక్షణ పూర్తి అయిన అనంతరము సంబంధిత పోలీస్ స్టేషన్ %వానూ% లకు ఈ శిక్షణ గురించి క్లుప్తంగా తెలియజేయాలని సూచించారు.ఈ సందర్భంగా అదనపు డీసీపీ ( అడ్మిన్ ) బస్వారెడ్డి , సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సతీష్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్యా కుమార్, మరియు నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని కోర్ డ్యూటీ ఆఫీసర్లు మరియు ఐటి కోర్స్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# బస్సు,లారీ "ఢీ"

(మొదటి పేజీ తరువాయి)

వెళ్తున్న ఆర్టీసీ బస్సు,కామారెడ్డి నుండి లింగంపేట వైపు వస్తున్న లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. లింగంపేట్ మండలంలోని ఎల్లమ్మ తాండ సమీపంలోని రహదారిపై శనివారం సాయంత్రం ఈ ప్రమాదం సంభవించినట్లు వారు తెలిపారు.ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ బద్ద నాగరాజు కుడికాలు విరగగా బస్సులో ప్రయాణిస్తున్న తొమ్మిది మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి.బస్సు కండక్టర్ శంకర్రావు, డ్రైవర్ శ్రావణ్, అల్లిపురం అంజవ్వ కాలేజీ వాడి,పడమటి సుశీల ఆరేపల్లి,చాకలి రాజేష్ కు ప్రియాల్,లింగమొల్ల రాజు,సత్యవ్వ శెట్పల్లి, బ్రాహ్మణపల్లి లక్ష్మీ తాడ్వాయి,నక్క రాజమణి దూస్గావ్ లకు గాయాలైనట్లు వారు తెలిపారు. ప్రమాదంలో గాయపడ్డ శతగాత్రులను 108 వాహనంలో కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ప్రమాదం జరిగిన స్థలంలో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోవడంతో సంఘటన స్థలానికి ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసరావు,స్థానిక ఎస్సై దీపక్ కుమార్ లు,పోలీస్ సిబ్బందితో వెళ్లి రాకపోకలకు అంతరాయం కలగకుండా క్లియర్ చేయడంతో వాహనాలు వెళ్లాయి.ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలుస్తుంది.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

సూర్య -బాన్సువాడ రూరల్



అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని రెడ్డి సంఘంలో బాన్సువాడ, బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాల లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అర్హులైన నిరుపేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు అందజేస్తుందన్నారు. మొదటి విడతలో 1599 మందికి నూతన రేషన్ కార్డులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, బీర్కూరు ఏఎంసీ చైర్మన్ శ్యామల, మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, నార్ల సురేష్, ఎజాజ్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలే పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



డిచ్పల్లి మండలం ధర్మారం(బీ ) గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాల/కళాశాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు. డైట్ చార్జీలను పెంచుతూ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన కొత్త మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అన్నది గమనించారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. నిర్లక్ష్యానికి తావివ్వకుండా, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక బోధన అందిస్తూ, మరింత మెరుగైన ఫలితాలు వచ్చేలా అంకిత భావంతో కృషి చేయాలని పాఠశాల నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు ఆఫీస్ రూంలో పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ లతో సమావేశమై, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పర్యవేక్షణ అధికారి ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పాఠశాల నిర్వహణను పక్కాగా పర్యవేక్షించాలని, విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ ప్రకారం ప్రతిరోజూ ఉడకబెట్టిన కోడిగుడ్లు అందిస్తున్నారా, టెండర్ ప్రక్రియ పూర్తయిందా అని ఆరా తీశారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. సిబ్బంది అటెండెన్స్, ఇతర రికార్డులను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల రోజువారీ దినచర్య గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్.సీ.ఓ సత్యనాథ్ రెడ్డి, డిచ్పల్లి తహసీల్దార్ సతీష్ రెడ్డి ఉన్నారు.

# డిజిటల్ అరెస్టు మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- బాల్కొండ ఎస్.ఐ కే శైలేందర్**

**సూర్య బాల్కొండ**



తెలియని వ్యక్తులపై డిజిటల్ అరెస్ట్ అనేది సైబర్ క్రైమ్ టెక్నిక్...ఇక్కడ మోసగాళ్ళు ఎస్ఎంఎస్‌లు పంపడం,వ్యక్తులకు వీడియో కాల్‌లు చేయడం,ప్రభుత్వ దర్యాప్తు సంస్థల నుండి చట్టాన్ని అమలు చేసే అధికారులుగా నటిస్తూ,మిమ్మల్ని బురిడీ కొట్టించి మీ దగ్గర నుంచి డబ్బులు దండుకుంటారు.కాబట్టి డిజిటల్ అరెస్టు మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఈ సైబర్ మోసాల పై ప్రజలు అవగాహన కలిగి ఉండి తమ వ్యక్తిగత ఆధార్ కార్డు నెంబర్,బ్యాంక్ అకౌంట్ నెంబర్,మొబైల్ ఓటిపి తదితర వివరాలను గోప్యంగా ఉంచాలని,మహాత్మా జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలలో బాల్కొండ ఎస్సై కే శైలేందర్ సూచించారు.మీ పేరు మీద డ్రగ్స్,తప్పుడు పాస్ పోర్టులు,మాదక ద్రవ్యాలు,అక్రమ రవాణా,మనీ లాండరింగ్,నిషేధిత వస్తువులు వచ్చినట్టుగా చెబుతారని,ఒకవేళ మీరు అసలు నేను ఎలాంటివి ఆర్డర్ పెట్టలేదని వారితో అరిచి చెప్పినా...వినరు.లేదు మీ పేరు మీద వచ్చింది కాబట్టి మీరే బాధ్యులు అవుతారని,చట్టపరంగా చిక్కుల్లో పడతారని మీకు చెబుతారు.ఈ విషయాన్ని మీరు నమ్మేలా చేస్తారు.కేసు డీల్ చేసి సెటిల్ మెంట్ చేసేందుకు డబ్బులు అడుగుతారు.నమ్మితే డబ్బులు పోతాయ్.ఇదే డిజిటల్ అరెస్ట్ అంటే...సీబీఐ శాఖ,పోలీస్ శాఖ,కస్టమ్స్,ఈడీ లేదా న్యాయమూర్తులు వంటి చట్టాన్ని అమలు చేసే సంస్థలు వీడియో కాల్‌ల ద్వారా అరెస్టులు చేయవని ఈ విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని తెలిపారు.డిజిటల్ అరెస్టు కేసుల్లో నిందితులు అధికారుల రూపంలో ఆడియో,వీడియో కాల్స్ చేస్తారు. వాట్సప్,స్కైప్ వంటి ప్లాట్ ఫామ్ ల ద్వారా వీడియో కాల్స్ చేస్తారు. బాధితులకు డిజిటల్ అరెస్ట్ వారెంట్లను జారీ చేస్తారు.మోసాలు,ఇతరత్రా చట్ట ఉల్లంఘనలను వివిధ కారణాలు చూపిస్తూ బాధితులను భయపెడతారు.కాబట్టి నిజమైనా అధికారులు ఎప్పటికీ డబ్బులు చెల్లించాలని,బ్యాంకింగ్ వివరాలు కావాలని అడగరనే విషయాన్ని ప్రజలు గమనించుకోవాలని తెలిపారు.సైబర్ మోసగాళ్లు డబ్బుల కోసం వారి చర్యలను వేగంగా నిర్వహిస్తారు.ఫోన్ కాల్స్ చేస్తూ డబ్బుల కోసం డిమాండ్ చేస్తుంటారు.వ్యక్తిగత సమాచారాన్ని,ఆర్థిక అంశాలు తదితర వివరాలను ఎప్పటికీ ఎవరికీ బహిర్గతం చేయకూడదని,మీరు మోసానికి గురవుతున్నారనే అనుమానం వచ్చిన వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 ని సంప్రదించాలని,పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందజేయాలని బాల్కొండ ఎస్సై సూచించారు.

తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయ్ అసోసియేషన్

## ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడిగా శ్రీకాంత్


**సూర్య వేల్పూర్**




తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయి అసోసియేషన్ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడిగా వేల్పూర్ డిప్యూటీ తాసిల్దార్ శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .ఈ మేరకు ఆయనకు ఎన్నికల అధికారి సతీష్ రెడ్డి నియామక పత్రాన్ని అందించారు. ఇందులో భాగంగా ఆర్మూర్ ఆర్ డి ఓ ఆఫీస్ లో తహసిల్దారుగా పనిచేస్తున్న విక్రమ్ అసోసియేట్ ప్రెసిడెంట్ గా, భరత్ ఆర్ ఐ బాల్కొండ జనరల్ సెక్రెటరీగా, అరవింద్ ఆర్ ఐ ఆలూరు ట్రెజరర్ ,గా వేల్పూర్ సీనియర్ అసిస్టెంట్ స్వాతి ఉపాధ్యక్షులుగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సతీష్ రెడ్డి తెలిపారు. వీరికి నియామక పత్రాలను అందజేశారు. మాపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న రెవెన్యూ ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. డివిజన్లోని రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి వారధిగాపని చేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు. అనంతరం ఎన్నికైన సభ్యులకు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వేల్పూర్ మండల కేంద్రంలో తాహసిల్దార్ డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్ ను పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్ప గుచ్చాన్ని అందించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని కన్నపూర్ గ్రామనికి చెందిన పలు పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.శనివారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారికి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో చేరినవారు బిజెపి పార్టీ నుండి గారబోయిన రామచంద్రం,నిజ్జన సవీన్,బిఆర్ఎస్ పార్టీ నుండి తిగుళ్ళ మైసయ్య,భోజన అనిల్,గండిగారి దాసు, నీరడి ప్రభుదాస్,గండిగారి అఖిల్,నీరడి లక్ష్మణ్, ఉన్నారు.ఎమ్మెల్యే మదన్మోహన్ రావు చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు వెల్లడించారు.

## ముత్యాల పోచమ్మ ఆలయాన్ని ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు..!

-నేడు ఎల్లారెడ్డి లో ముత్యాల పోచమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న ఎమ్మెల్యే మదన్ మోహన్

**- సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రసాద్ గౌడ్, గాదె తిరుపతి..!**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ముత్యాల పోచమ్మ ఆలయంలోనేడు ఆదివారం బోనాల పండుగ ఏర్పాటుకు ఆలయ కమిటీ సభ్యులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని లైటింగ్ తో, అన్ని రకాల పూల దండలతో ముత్యాల పోచమ్మ ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. పట్టణంలోని పురవీధులన్నీ కూడా కాషాయంతో దర్శనమిస్తున్నాయి. ఎటు చూసినా పెద్దపెద్ద ఫ్లెక్సీలు తమ తమ నాయకుల ఫోటోల పక్కన చిన్న చిన్న నాయకులు తమ ఫోటోలు వేయించుకొని ప్రధాన రహదారి తో పాటు, పెద్ద మజీద్ వద్ద, స్థానిక గాంధీ చౌక్ తో పాటు అక్కడక్కడ అందంగా అమర్చారు, ఆషాడం చివరి మాసం లో భాగంగా చివరి ఆదివారం కావడం తో పట్టణంలోని, ఊరును కాపాడే ఊరడమ్మ తల్లి, ముత్యాల పోచమ్మ ఆలయంలో నేడు బోనాల ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు మహిళలు, యువతులు, ఉదయాన్నే ముస్తాబై పెద్దయెత్తున ఆలయానికి తరలి రానున్నారు ముత్యాల పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు,సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్, కాంగ్రెస్ నాయకుడు గాదె తిరుపతి మాట్లాడుతూ బోనాల ఉత్సవంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ పాల్గొంటున్నట్లు తెలిపారు, పట్టు వస్త్రాలు సమర్పిస్తారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు, అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, పాండ్రే వినోద్ కుమార్, పటేల్ లక్ష్మణ్ మాట్లాడారు పట్టణంలోని శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయంలో జరిగే బోనాల ఉత్సవాలలో ప్రజలందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఈ సందర్భంగా వారు తెలిపారు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు . అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ఎమ్మెల్యే కు స్వాగతం పలికేందుకు ఆలయ కమిటీ తరపున అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో, ఆలయ పూజారి పాముల సంగమేశ్వర్, తోట పోచయ్య, శ్రీనివాస్ గౌడ్, (నీలకంఠం) వంజరి నారాయణ తో పాటు సభ్యులు పాల్గొన్నారు.



## పురాతన నాణాలు, కరెన్సీల ప్రదర్శన

**సూర్య -బాన్సువాడ రూరల్**

బాన్సువాడ పట్టణానికి చెందిన రుద్రంగి గంగాధర్ కు దేశ, విదేశీ కరెన్సీ, నాణాలు, స్టాంపులను సేకరించడం హాబీ . శనివారం పట్టణంలోని రిపుల్స్ పాఠశాలలో విద్యార్థుల కోసం 300 సంవత్సరాల క్రితం నాటి నాణాలు, నోట్లను ప్రదర్శించారు. విద్యార్థులకు పురాతన నాణ్యాలు, కరెన్సీల గురించి వివరించారు.189 దేశాల కరెన్సీతో పాటు 10, 20, 50, 60, 100, 150, 200, 500,1000 రూపాయల నాణ్యాలను ప్రదర్శించారు. అదేవిధంగా పురాతన కాలం నాటి రేడియో లైసెన్స్, పలు దేశాలకు సంబంధించిన స్టాంపులను, విదేశాలలో రిలీజ్ అయిన హిందూ దేవుళ్ళ స్టాంపులను ప్రదర్శించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు కూడాఉత్సాహంగా, ఆసక్తిగా తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫాల్గుణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు శనివారం వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యురాలు రాంబాయి తెలిపారు.పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటుచేసి 195 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయగా 25 మంది విద్యార్థులకు చర్మ వ్యాదులు రావడంతో ఆరోగ్య పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగిందన్నారు.చర్మ వ్యాదులు రాకుండా వ్యక్తి గత శుభ్రత పాటించాలని విద్యార్థులకు ఆమె పలు సూచనలు చేశారు.వైద్య శిబిరంలో ఆరోగ్య సిబ్బంది ఫరీదా, భాగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఐను సన్మానించిన బిజెపి నేతలు

**సూర్య -నసురుల్లాబాద్**



బాన్సువాడ రూరల్ సిఐగా నూతనంగా నియమితులైన తిరుపతయ్యను బిజెపి నేతలు సన్మానించారు. నసురుల్లాబాద్ మండలం బిజెపి నాయకులు శనివారం బాన్సువాడ రూరల్ సిఐ కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు ఆధ్వర్యంలో ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి ,శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమ ంలో నసురుల్లాబాద్ మండల సీనియర్ నాయకులు అనుసూరి శ్రీనివాస్, గొడిసెల యాదగిరి గౌడ్, పెర్క రాములు, అరిగె నారాయణ , అనిల్ గుప్త, మనూర్ సాయిలు, కంది పెద్ద మల్లేష్, కొప్పుల సాయిలు, ఉల్లెంగ పర్వయ్య, ఉల్లెంగ కిష్టయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన జుక్కల్ నాయకులు

**సూర్య ప్రతినిధి పెద్ద కోడపగల్:**



శనివారం సచివాలయంలో జుక్కల్ ఎస్ సి సెల్ చైర్మన్ సౌధాగర్ అరవింద్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి గారిని మర్యాదపూర్వకంగా కలిసి జుక్కల్ నియోజక వర్గ సమస్యలను తెలియచేశామని అన్నారు. ఆయన వెంట జుక్కల్ కాంగ్రె స్ నాయకులు విట్టల్ పటేల్, బిచ్కుంద మాజీ జెడ్పిటిసి కమల్ కిషోర్, ఓబీసీ కన్వీనర్ రామలింగం, మాజీ ఎంపీటీసీ అవర్ సురేష్ నిజాంసాగర్ మాజీ ఎంపిటిసి ప్రదీప్, మైనారిటీ నాయకులు పాషా సెట్, జుక్కల్ మండల అధ్యక్షులు సంజు పటేల్, వినోద్ పటేల్, పుల్లెల విట్టల్ తదితరులు ఉన్నారు.

# జూలై 23న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బందు ను జయప్రదం చేయండి

**- పి డి ఎస్ యు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 23న జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ( పి.డి.ఎస్.యు ) రాష్ట్ర సహాయ కార్యదర్శి జి సురేష్ , (ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు అరుణ్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని, వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా (పి.డి.ఎస్.యు) రాష్ట్ర సహాయ కార్యదర్శి జి సురేష్,(ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు అరుణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18,19 నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థలను గాలికి వదిలేయడం సరైనది కాదు.పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్న విద్యాసంస్థలకు గత సంవత్సరాల తరబడి రావలసిన స్కాలర్షిప్,ఫీజు రియింబర్స్మెంట్ 8000 వేల కోట్ల బకాయిలే పెండింగ్లో ఉండడంతో విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి అనేక రకాలైయిన ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది.కాలేజీ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని వేధిస్తున్నారు. గత ప్రభుత్వం మన ఊరి మనబడి అనే కార్యక్రమం పెట్టి ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న మూత్రశాల లను మరుగుదొడ్లను వంటశాలలను పాత బిల్డింగ్లను కూల్చివేసి కొత్తవి కడతామని చెప్పి వదిలేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలు వేసి కనీసం వి ద్యార్థులకు అందించవలసిన మూత్రశాలలు మరుగుదొడ్లనైన నిర్మించకపోవడం వల్ల విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. అమ్మాయిలు అబ్బాయిలు బయటికి వెళ్లడం వల్ల అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే భవనాలు మరుగుదొడ్లు మూత్రశాలలో వంట గదులను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కార్పోరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలు చట్టాల ప్రకారం ఈ ఒక్క ప్రైవేటు ,కార్పోరేట్ విద్యా సంస్థలను నడవడం లేదు ఎవరికి వారే ఇష్టానుసారంగా ఫీజుల దందాను చేస్తున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్య సంస్థల్లో పకడ్బందీగా అమలు చేయాలి. తదితర డిమాండ్స్ పైన జూలై 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ బందు కు విద్య సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు మేధావులు సహకరించి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ఎఫ్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి జబ్బర్ ,ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ శివ, పి డి ఎస్ యు జిల్లా నాయకులు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాల అందజేత

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని పచ్చల నడుకుడ గ్రామంలోని మహిళా భవనంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమాలలో భాగంగా ఈరోజు వేల్పూర్ మండల ఇందిరా క్రాంతి వేల్పూర్ కార్యాలయం వారి ఆధ్వర్యంలో లోను బీమా, వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేల్పూర్ ఐకెపి ఏపిఎం మాణిక్యం, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నర్సారెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 2024 నుండి ఆగస్టు 2024 వరకు 5 నెలల బ్యాంకు లోను వడ్డీ లేని రుణాలను 130 సంఘాలకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.మొత్తం 18లక్షల 11వేల 223 రూపాయల రుణాల వడ్డీని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే బ్యాంకు లోను తీసుకుని మరణించిన బంగారు గంగామణికి 41,122 రూపాయలు, ఎలేటీ లక్ష్మి కి 68,532 రూపాయలు, షబానా బేగం కు 1,27,146 రూపాయల చొప్పున మూడు కుటుంబలకు రుణమాఫీ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపిఎం మాణిక్యం, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నర్సారెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్, ఐకెపి సీసీ వరలక్ష్మి, వివోఏ లు కవిత, అనిత, రజిని, సంధ్యారాణి, లావణ్య సుమలత, గ్రామ సంఘ అధ్యక్షులు,మహిళా సంఘ సభ్యులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పంటలను కాపాడాలని వినతి

**సూర్య- నవీపేట్**



మండలంలో నిజాం సాగర్ డి50 కెనాల్ ఆయకట్ట కింది రైతులు పండిస్తున్న వరి పంట పొలాలకు వెంటనే సాగునీరు అందించి పంటలను కాపాడాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం తహసిల్దార్ వెంకటరమణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ద్యాగ సరిన్ మాట్లాడుతూ. మండలంలో 70% గ్రామాల రైతులు డి50 కెనాల్ పై ఆధారపడి వ్యవసాయం సాగు చేస్తున్నారని. సమృద్ధిగా వర్షాలు కురుస్తా యని ఆశించిన రైతులు పంటలు వేసుకున్నారని, వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాంసాగర్ డి50 కాలువ ఆయకట్టు కింద గల పంటలకు సాగునీరు అందించి కాపాడాలని కోరారు. లేనియెడల రైతుల పక్షాన ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు భోజన, మండల ప్రధాన కార్యదర్శులు రాజేందర్ గౌడ్, భూషణ్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శ్రీకాంత్, మండల అధ్యక్షులు బండారి రాజశేఖర్, ఆనంద్, శ్రీనివాస్ గౌడ్, గణేష్, ప్రవీణ్, రాము, గోపాల్, సందీప్, రాజు, వినయ్ తదితర రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని కుకునూరు ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలో సంయుక్తంగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఇరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఎత్తుకున్న బోనాలతో పాఠశాల నుండి గ్రామంలోకి ర్యాలీగా వెళ్లి గాంధీ విగ్రహం వద్ద గల కూడలిలో బోనాలను ఉంచి, ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి అనంతరం నృత్య ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినిలు బోనాల కు సంబంధించిన జానపద గేయాలతో చక్కని నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు టీ. హరిచరణ్ మరియు ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటి నుండే సంస్కృతి, సంప్రదాయాలు అలవడడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా చేసిన నృత్య ప్రదర్శన అందరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో ఇరు పాఠశాలల ఉపాధ్యాయ బృందం పతాని గంగాధర్, నాగేంద్ర, శ్రీధర్ రావు, అశోక్, చరణ్ దాస్ సురేష్, నాగరాజు, రవీందర్, మల్లన్న, ప్రవంతి ,తేజస్విని నరేందర్, పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో జిల్లా వ్యవసాయ అధికారులు ఆకస్మిక తనిఖీలు

**సూర్య - మోపాల్,**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గల ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి మేకల గోవింద్ శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైతులకు తగినంత యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులు తమకు కావలసిన యూరియాను విడితల వారీగా తీసుకెళ్లాలని, తగిన మోతాదుకు మించి నత్రజని యూరియా ఎరువులను వాడితే పంటలకు చీడ పీడల ఉధృతి పెరిగి దిగుబడి తగ్గే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఎరువుల దుకాణాల్లో యూరియా నిలువలను తనిఖీ చేసి రికార్డులను ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలని, పిఒఎస్ మిషన్ల ద్వారానే విక్రయించాలని ఆదేశించారు. కృత్రిమ కొరత సృష్టించిన, అధిక ధరలకు అమ్మిన తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జెడిఏ వెంటనిజామాబాద్ అర్బన్ ఏడిఏ విరస్వామి, మండల వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి,ఏఈఓ చక్రపాణి ఉన్నారు.

# బాన్సువాడ, బీర్కూర్ తహసిల్దార్ల బదిలీ

**సూర్య- బాన్సువాడ రూరల్.**

బాన్సువాడ, బీర్కూర్ తహసిల్దార్లు బదిలీ అయ్యారు. బాన్సువాడ తాసిల్దార్ వరప్రసాద్ బీర్కూరుకు బదిలీ కాగా, బీర్కూర్ తాసిల్దార్ లత బాన్సువాడ తాసిల్దార్ గా బదిలీపై వచ్చారు. ఈ మేరకు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఉత్తర్వులుజారీ చేశారు..

# బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ ఎంపీడీవోగా బ్రహ్మానందం శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఆర్మూర్ ఆయన బదిలీపై మాక్లూర్ వచ్చారు.గతంలో ఇక్కడ పనిచేసిన లక్ష్మారెడ్డి ధర్పల్లి బదిలీ అయ్యారు.మండల పరిషత్ కార్యాలయంలో ఇంఛార్జి ఎంపీడీవో లక్ష్మారెడ్డి నుంచి నూతన ఎంపీడీవో బ్రహ్మానందం బాధ్యతలు తీసుకున్నారు.అనంతరం మదన్ పల్లి గ్రామంలో నిర్వహించిన హెల్త్ క్యాంపును సందర్శించారు.డెంగ్యూ సోకిన మహిళా ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్,ఏపీవో ఓంకార్,తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**కుమ్మన్ పల్లి**




లైన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవ వారి ఆధ్వర్యంలో శనివారం సాలూరా మండలం కుమ్మన్ పల్లి గ్రామపంచాయతీ ఆవరణలో టీబీ క్యాంపు నిర్వహించి తెమడ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీబి జిల్లా సూపర్వైజర్ ఎండి అహ్మద్ మాట్లాడుతూ దగ్గు దమ్ము బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపించినచో తప్పనిసరిగా టీబి పరీక్షలు చేసుకోవాలని, టీబీ ఉన్న రోగి దగ్గినప్పుడు పక్కన ఉన్నటువంటి 20 మంది వరకు ఈ వైరస్ వ్యాపించే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఐ క్యాంప్ చైర్మన్ లయన్ సురబత్తుని శ్రీనివాసరావు, అధ్యక్షులు లయన్ ఎం. గోవింద్ రెడ్డి, కార్యదర్శి లయన్ కుమ్మరి పోశెట్టి, లయన్ సభ్యులు నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ, ఏఎన్ఎం విజయ్, ఆశ వర్కర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసుల శ్రమదానం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం సిఐ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం సిఐ సంపత్ కుమార్ మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎస్సై ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఇసుక లారీ పట్టివేత

**సూర్య మాక్లూర్**

మండలంలోని దాస్ నగర్ వద్ద ఇసుక లారీని పట్టుకున్నట్లు మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కోరుట్ల నుండి ఇసుక లారీ నిజామాబాద్ వైపు ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న లారీని పట్టుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# ప్రభుత్వం నిర్దేశించిన సేవలను, ధరల పట్టిక ప్రకారం మాత్రమే సేవలు అందించాలి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ నగరంలో న్యూ అంబేద్కర్ భవన్లో నిజామాబాద్ ఉత్తర మరియు దక్షిణ మండల పరిధిలోనికి వచ్చే మీసేవ కేంద్ర నిర్వాహకుల సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేందర్ విచ్చేసి మాట్లాడారు మరియు ఈ సమావేశము నిజామాబాద్ ఉత్తర తహసిల్దార్ బి విజయ కాంత్ రావ్, దక్షిణ తాసిల్దార్ జె బాలరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆర్డీఓ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ జిల్లా




నిజామాబాద్ నగరంలో ఉన్న మీసేవ సెంటర్లు ప్రభుత్వం నిర్దేశించిన సేవలను మరియు ధరల పట్టిక ప్రకారం మాత్రమే సేవలు అందించాలని తెలిపారు. అదనంగా రుసుము స్వీకరించినట్లు ఫిర్యాదు వస్తే వారి పైన చర్యలు తీసుకోవాలని తెలిపారు మరియు దరఖాస్తు స్వీకరించి సమయంలో అన్ని దస్తావేజులను ధృవపాత్రాలను పరిశీలించి అప్లోడ్ చేయవలెనని తెలిపారు రేషన్ కార్డుల జారీకి మధ్యవర్తులు ఎవరైనా ఉంటె వారిపైన కేసు నమోదు చేయబడునని తెలపడం జరిగింది. కావున జాగ్రత్త వహించి ఇలాంటి తప్పిదాలు ఫిర్యాదు లేకుండా ఉండాలని ఆర్డిఓ గారు తెలిపారు ఈ సమావేశంలో నిజాంబాద్ ఉత్తర మరియు దక్షిణ మండల అందరి మీసేవ ఆపరేటర్లు యాజమాన్యాలు పాల్గొనడం జరిగింది.

# పలువురిని పరామర్శించిన భాస్కర్ రెడ్డి

**సూర్య బాన్సువాడ**



బాన్సువాడ నియోజకవర్గంలో అనారోగ్యానికి గురై కోలుకున్న పలువురుని ఉమ్మడి నిజాంబాద్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పరామర్శించారు. నియోజకవర్గంలోనివర్ని,బాన్సువాడ రూరల్ మండ లాలలో పలువురు ఆత్మీయుల కుటుంబసభ్యులను శనివారం ఆయన పరామర్శించారు. వర్ని మండలం కోకల్ దాస్ తండా మాజీ సర్పంచ్ బర్యా నాయక్ గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నారు . వారి స్వగృహానికి వెళ్లి బర్యా నాయక్ నుపరామర్శించారు. బాన్సువాడ మండలం హన్మాజీపేట మాజీ ఉప సర్పంచ్ రంగరి సాయిరాం తల్లి నరసవ్వ కొన్ని రోజుల క్రితం మృతి చెందడంతో వారిని పరామర్శించా రు.కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం చెప్పారు. హాన్మాజీపేట్ మాజీ సర్పంచ్ బాలయ్య వారం రోజుల క్రితం కంటి ఆపరేషన్ చేసుకోవడంతో పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారూ. సంగోజిపేట్ గ్రామస్థులు నాగభూషణం తల్లి పెంటవ్వ కొన్ని రోజుల క్రితం మృతి చెందడంతో వారిని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కల్పించారు. ఆయన వెంట నియోజవర్గ నాయకులు, ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీ పై చేస్తున్న - అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

**సూర్య - మోపాల్,**




బీఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక లేనిపోని అసత్యపు ఆరోపణలు చేస్తూ జిల్లా ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని, మాజీ రాష్ట్ర యాత్ కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్ రామూర్తి గోపి విమర్శించారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు పాలించిన కేసీఆర్ ప్రభుత్వం కాంగ్రెస్ నేతలపై అనేక అక్రమ కేసులు, దాడులు, పాల్పడ్డ విషయం మర్చిపోయారా అని ఆయన ప్రశ్నించారు. విటన్నిటిని చుస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన విమర్శించారు. తమపై తమ పార్టీ కార్యకర్తలపై బీఆర్ఎస్ నేతలు కార్యకర్తలు దాడులకు దిగితే చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ఎన్ ఎస్ యూ ఐ జనరల్ సెక్రెటరీ వేణురాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు విక్కీ యాదవ్,వినోద్ కుమార్, శోభన్, అవిన్, రమేష్,నరేందర్ సింగ్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి మహాత్మా జ్యోతిభపులే బీసి బాలికల రెసిడెన్సియల్ పాఠశా లలో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల లో బోనాల కు ప్రత్యేకంగా అలంకరించారు. పాఠశాల విద్యార్థినులు వివిధ వేశాధారణాలతో నృత్యాలు చేశారు.పాఠశాలలో బోనాల పండుగ వాతావరణం నెలకొంది.. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాదవి, ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.



# బ్యాంకులు, లోన్ సంస్థల వద్ద సీసీ కెమెరాలతో భద్రత ఏర్పాటు చెయ్యాలి...!

## -డీఎస్పీ సుంకరి శ్రీనివాస్ రావు

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి సర్కిల్ పరిధిలోనీ అన్ని రకాల బ్యాంకుల మేనేజర్లతో, వివిధ ప్రవేట్ లోన్ సంస్థల ప్రతినిధులతో శనివారం సమా వేశం నిర్వహిం చారు, ఈ సమావేశంలో ఎల్లారెడ్డి, లింగంపేట్, నాగిరెడ్డిపేట్, పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఆయా బ్యాంకుల మేనేజర్లతో మాట్లాడారు ,ఆయన మాట్లాడుతూ ఆర్థిక లావాదేవీలకు చెందిన ప్రైవేట్ లోన్ సంస్థల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చెయ్యాలని డీఎస్పీ సుంకరి శ్రీనివాస్ రావు తెలిపారు. ఎల్లారెడ్డి సర్కిల్ పరిధిలోని బ్యాంకు మేనేజర్లు ప్రైవేట్ లోన్ సంస్థల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తప్పని సరిగా ఖాతాదారులకు భద్రత ఏర్పాటు చెయ్యాలని డీఎస్పీ సుంకరి శ్రీనివా సరావు ఆదేశించారు. బ్యాంకుల వద్ద దొంగతనాల నివారణకు సీసీ కెమెరా లు తప్పనిసరిగా అమర్చాలని, వాటి పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలిం చాలని పలు సూచనలు చేశారు . బ్యాంకు మేనేజర్లు, లోన్ సంస్థల ప్రతిని ధులకు సైతం పోలీస్ శాఖ పూర్తి సహకారం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్, లింగంపేట, నాగిరెడ్డిపేట్ ల ఎస్సైలు దీపక్, భార్గవ్ పాల్గొన్నారు.

# కాల్ పోల్ గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ మోపాల్ మండలంలోని కాల్ పోల్ గ్రామంలో నమోదైన జ్వరాల చికిత్స కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి డిస్టిక్ మలేరియా ఆఫీసర్ డాక్టర్ తుకారం రాథోడ్,డిస్టిక్ సర్వేలెన్సు ఆఫీసర్ డాక్టర్ నాగరాజు, డిస్టిక్ ఎపిడమాలజిస్ట్ డాక్టర్ వెంకటేష్,స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు dr అజ్మల్ & డాక్టర్ ప్రత్యూష మరియు సిబ్బంది చేత వైద్య బృందాన్ని కాల్ పోల్ గ్రామానికి పంపించి నూతనంగా నమోదు అవుతున్న జ్వరాలపై ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది . అదేవిధంగా ఆశాల ద్వారా జ్వర సర్వేను గృహ సందర్శన ద్వారా చేసి, ప్రతి ఒక్కరికి జ్వరాలపై అవగాహన కలిగించడం జరిగింది. ఇంకా గ్రామంలో నెలకొన్న నీటి నిల్వలను తొలగించడం, యాంటీ లార్వల్ మెజర్స్ నిర్వహించడం, టెమీపాస్ స్ప్రే చేయడంతో పాటు . ఇంకా గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. మొత్తం 152 మందికి పరీక్షించి 28 మందికి ఆర్డిటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. వారిలో ఏడుగురికి నిర్ధారణ కోసం తెలంగాణ దయాగ్నస్టిక్ హబ్ కి శాంపిల్స్ పంపించడం జరిగింది. యాంటీ లార్వల్ ఆపరేషన్ మొత్తం 105 గృహాలలో నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరాన్ని జ్వరాలు తగ్గేవరకు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పి హెచ్ సి వైద్య సిబ్బందితో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో టీజీవీపి ముందుంటుంది

**సూర్య- బిక్కనూర్**



విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం టీజీవీపి ముందుంటుందని టీజీవీపి మండల అధ్యక్షుడు భరత్ కుమార్ చెప్పారు. శనివారం మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు, ప్రైవేటు పాఠశాలలలో సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న విద్యార్థి సంఘమైన టీజీవిపి సభ్యత్వ నమోదుకు మండలంలో అపూర్వ స్పందన లభించినట్లు ఆయన చెప్పారు. విద్యారంగ సమస్యలపై ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీజీవీపి మండల నాయకులు ఉన్నారు

# లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లో ఘనంగా బోనాల పండగ సంబరాలు

**సూర్య బాల్కొండ /మెండోరా**



మెండోరా మండలం వెల్గటూర్ గ్రామంలో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ పాఠశాల లో తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించరు. ఇట్టి వేడుకలు బోనాల పండుగ విశిష్టత, ప్రాధాన్యతను విద్యార్థులు వారి మాటలలో, పాటలలో చక్కగా వివరించారు. విద్యార్థినిలు అమ్మవారి వేశాధారణ, గ్రామ దేవతలు వేశాధారణలు ప్రత్యేకముగా ఆకర్షణగా నిలిచాయి, ఇట్టి బోనాలు పండగ ఉత్సవాలు విక్షించిన తల్లిదండ్రులు, విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అజ్మాత్ పాషా మాట్లాడుతు బోనాల పండగ గొప్పతనం గురించి వారు వివరించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాలొగొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రంలో శనివారం రోజు సాయంత్రము ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను ఇద్దరు లబ్ధిదారులకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భ ంగా అర్హులైన లబ్ధిదారులు నియోజకవర్గ ఇంఛార్జి ముత్యాల సునీల్ కుమా ర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ చెక్కులను బ్రహ్మదండి భారతి,నాయకుడు భులక్ష్మి లకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ముల శ్రీనివాస్,ఏలేటి రాములు, గోపి, మల్లారెడ్డి, అబ్రర్, డిష్ రవి, రాము, శ్రీనివాస్, గంగారాం, సుభాష్, గోపీ, మయుర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన ఎంపీఓ

**సూర్య,లింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలు పిఎన్ఓ యాప్ లో నమోదు చేయాలని ఎంపీఓ మలహరి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శనివారం ఆయన లింగంపేట్ మండలంలోని ఎల్లారం, నల్లమడుగు, లింగంపల్లి ఖుర్దు, కొయ్యగుండు తండా లను సందర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలను పంచాయతీ కార్యదర్శులు సర్వే చేస్తూ నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యాప్ లో లాగిన్లు క్లియర్ అయినవారు ఆదివారం కూడా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారి వివరాలు యాప్ లో నమోదు చేయాలని కార్యదర్శులకు ఆదేశించారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, సావిత్రి,ప్రశాంత్,యాసుబ్,భవాని ఉన్నారు.

# నూతన చట్టాలు గురించి న్యాయసలహాలు అందించిన పి. లక్ష్మీనర్సయ్య, డిప్యూటీ డైరెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సాంబశివ రెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి. లక్ష్మీనర్సయ్య, నిజామాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో ఆర్గనైజింగ్ కేసుల గురించి క్లుప్తంగా వివరించారు. మరియు కొత్తగా వచ్చిన BNS చట్టం గురించి, నేరస్తులను విచారించి ఏ విధంగా శిక్షపడేటట్లు చూపవలసిన మార్గాలు గురించి తెలిపారు. ఎట్టి పరిస్థితిలోనైనా నేరస్తులను శిక్షపడేటట్లు చూడాలని తెలిపినారు. ఇటీవల నూతనంగా నియమింపబడిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ . నర్సింహారెడ్డికి సన్మానించారు అడిషనల్ సెషన్స్ కోర్టు, నిజామాబాద్. ఈ సమావేశంలో జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పీసు రాజేశ్వర్ రెడ్డి, బంటు వసంత్, జి. శ్యాంరావు, డా సమ్మయ్య, శ్రీనివాస్ ఖాందేష్, జి. రామకృష్ణ, చిదిరాల రాణి, యండి. రహీముద్దిన్, భూసారపు రాజేష్ గౌడ్, జి. నర్సింహారెడ్డి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పాల్గొన్నారు. నిజామాబాద్ డిప్యూటి డైరెక్టర్ శ్రీ పి. లక్ష్మీనర్సయ్య అధ్యక్షత వహించారు.



## కార్మిక శాఖ జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యునిగా న్యాయవాది మాణిక్ రాజు నియామాకం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, సీనియర్ న్యాయవాది బి. మాణిక్ రాజు ను జిల్లా కార్మిక శాఖ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియమిస్తు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ గా జిల్లా కలెక్టర్, కన్వీనర్ గా జిల్లా అదనపు కలెక్టర్, సభ్యులుగా పోలీస్ కమిషనర్, జిల్లా కార్మిక శాఖ అధికారి, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి, జిల్లా గిరిజన శాఖ అధికారి లతో పాటు కొందరు సామాజిక సేవ కార్యకర్తలు ఉన్నారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ తరపున న్యాయవాది మాణిక్ రాజు విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా ప్రాతినిధ్యం వహించనున్నారు. భవన కార్మిక సంఘాలతో కలిసి పలు సంక్షేమ పథకాలు వారి దరికి చేరే విదంగా మాణిక్ రాజు కృషి చేశారు. కార్మికులకు కార్మిక చట్టాలు వాటి ప్రయోజనం గూర్చి న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేయించారు. పదుల సంఖ్యలో కార్మికులకు తన స్వంత డబ్బుతో భీమా సౌకర్యం కల్పించారు. పలువురు న్యాయవాదులు రాజు కు అభినందనలు తెలియజేశారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద, కామారెడ్డి ఆధ్వర్యంలో నోటుబుక్స్ పంపిణీ

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి,**




లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద కామారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలలో మొదటి తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు 400 కి పైగా నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం విద్యాభివృద్ధికి తోడ్పడే సమాజ సేవలో భాగంగా నిర్వహించబడింది. విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మంచి విలువలతో కూడిన విద్యా ప్రమాణాలను అందుకోవాలని లయన్స్ క్లబ్ సభ్యులు ఆకాంక్షించారు. త్వరలోనే ఆరోగ్య శిబిరాన్ని కూడా పాఠశాలలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ మారుతి, లయన్స్ క్లబ్ ఆఫ్ కామారెడ్డి అధ్యక్షుడు మరియు కార్యదర్శి ఆంజనేయులు, సభ్యులు భూపేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం వారి సేవకు ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**సూర్యలింగంపేట్**

లింగంపేట్ మండలంలోని కన్నపూర్ గ్రామనికి చెందిన పలు పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారికి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరినవారు బిజెపి పార్టీ నుండి గారబోయిన రామచంద్రం, నిజ్జన సవీన్, బిఆర్ఎస్ పార్టీ నుండి తిగుళ్ళ మైసయ్య, భోజన అనిల్, గండిగారి దాసు, నీరడి ప్రభుదాస్, గండిగారి అఖిల్, నీరడి లక్ష్మణ్, ఉన్నారు. ఎమ్మెల్యే మదన్మోహన్ రావు చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు వెల్లడించారు.

## పాఠశాలలో బోనాల సంబరాలు

**సూర్య- నవీపేట్**




మండలంలో గల ప్రాథమిక పాఠశాల శివతాండలో శనివారం ఘనంగా బోనాల పండుగ సంబరాలను నిర్వహించారు. పాఠశాలలోని చిన్నారులు శివసత్తులు, పోతరాజుల వేషధారణలో ఆలరించడంతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. అనంతరం స్థానిక భవాని మాత ఆలయంలో బోనాలను సమర్పించారు. ప్రధానోపాధ్యాయులు శివకుమార్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ బోనాల పండుగని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ముఖ్యమేనని, మన తెలంగాణ చరిత్ర విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో పండగను నిర్వహించామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, మమత అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డిలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు బోధించుటకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి ఈ క్రింది ఖాళీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఖాళీల వివరాలు - తెలుగు-3- హిందీ - 1- ఇంగ్లీష్- 2- పొలిటికల్ సైన్స్-1- హిస్టరీ -1- బి.బి.ఏ - 1 - కంప్యూటర్ సైన్స్- 3- ఫారెస్ట్రీ - 2- ఫిసిరీస్ -1 - జువాలజీ-1- మ్యాథమెటిక్స్ -1- స్టాటస్టిక్స్ -1- ఫిజిక్స్ -1 అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో 55% మార్కులతో పీజీ పాసై ఉండాలి. ఎస్సీ,ఎస్టీలకు 50 శాతం ఉండాలి. పిహెచ్. డి./ నెట్/ సెట్/ బోధనానుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుంది. ఎంపిక ప్రక్రియ కళాశాల విద్యా కమీషనర్ నిబంధనల ప్రకారం జరుగుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల జూలై 23వ తారీకు లోగా సాయంత్రం 4గంటలలోపు తమ దరఖాస్తులు కళాశాల పనివేళల్లో కార్యాలయము యందు అందజేయాలి. ఇంటర్వ్యూలు ఈనెల జూలై 24తారీకున ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి (స్వయం ప్రతిపత్తి) నందు నిర్వహించబడతాయని కళాశాల ప్రిన్సిపల్ డా.కె. విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**కుమ్మన్ పల్లి**

లైన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవ వారి ఆధ్వర్యంలో శనివారం సాలురా మండలం కుమ్మన్ పల్లి గ్రామపంచాయతీ ఆవరణలో టీబీ క్యాంపు నిర్వహించి తెమడ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిబి జిల్లా సూపర్వైజర్ ఎండి అహ్మద్ మాట్లాడుతూ దగ్గు దమ్ము బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపించినచో తప్పనిసరిగా టిబి పరీక్షలు చేసుకోవాలని, టీబీ ఉన్న రోగి దగ్గినప్పుడు పక్కన ఉన్నటువంటి 20 మంది వరకు ఈ వైరస్ వ్యాపించే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఐ క్యాంప్ చైర్మన్ లయన్ సురబత్తుని శ్రీనివాసరావు, అధ్యక్షులు లయన్ ఎం. గోవింద్ రెడ్డి, కార్యదర్శి లయన్ కుమ్మరి పోశెట్టి, లయన్ సభ్యులు నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ, ఏఎన్ఎం విజయ్, ఆశ వర్కర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వనమహోత్సవం లో అందరు భాగస్వాములు కావాలి - ఎమ్మెల్యే లక్ష్మికాంత్ రావు

**సూర్య పెద్ద కొడపుగల్**




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మికాంత్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం పెద్ద కొడపుగల్ మండలం జగన్నాథపల్లి గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చెట్లను నాటి సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందని అన్నారు. వృక్షాలు తగ్గిపోవటం తో పర్యావరణ అసమతు ల్యత ఏర్పడుతుందని అందుకే అన్ని కాలాలు సమయానుకూలంగా రావడం లేదని అన్నారు. వృక్షాలు పెరిగితే మనుషులకే కాదు జంతువులకు వన్య ప్రాణులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. అందుకే మనం అందరం బాధ్యతగా మొక్కలు నాటి పెంచాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు అటవి శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డి లో సెల్ టవర్ ఎక్కి వ్యక్తి నిరసన

**సూర్య, నాగిరెడ్డిపేట్**



తమ ఇంటి వద్ద విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసి వీధిలైటు అమర్చాలని డిమాండ్ చేస్తూ సెల్ టవర్ ఎక్కి వ్యక్తి నిరసన తెలిపిన సంఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మా రెడ్డి గ్రామానికి చెందిన జోడు గంగరాజు తమ ఇంటి వద్ద విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసి విధి లైట్ అమర్చాచాలని కోరుతూ గ్రామ సమీపంలోని సెల్ టవర్ లైకి ఎక్కాడు. విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని, వీధిలైటు అమర్చాలని స్థానిక విద్యుత్ సిబ్బందికి ఎన్నిసార్లు కోరినా విద్యుత్ సిబ్బంది పట్టించుకోవడం లేదని జోడు గంగరాజు ఆరోపించాడు. విద్యుత్ సిబ్బంది తన సమస్యను పట్టించుకోక పోవడంతో సెల్ టవర్ ఎక్కి తన నిరసన తెలిపాడు. గంగారాజు సెంట్రల్ ఎక్కిన సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి హుటా హుటిన వెళ్లారు. విషయం తెలుసుకుని విద్యుత్తు అధికారులతో మాట్లాడారు. సమస్యను పరిష్కరిస్తానని గంగరాజుకు ఎస్సై నచ్చజెప్పారు. దీంతో సెల్ టవర్ ఎక్కిన గంగరాజు సెల్ టవర్ నుంచి క్రిందికి దిగి వచ్చాడు.

## సీఐను సన్మానించిన బిజెపి నేతలు

**సూర్య -నసురుల్లాబాద్**

బాన్సువాడ రూరల్ సిఐగా నూతనంగా నియమితులైన తిరుపతయ్యను బిజెపి నేతలు సన్మానించారు. నసురుల్లాబాద్ మండలం బిజెపి నాయకులు శనివారం బాన్సువాడ రూరల్ సిఐ కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు ఆధ్వర్యంలో ఆయనకు పుష్పగుచ్చాన్ని అందించి ,శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నసురుల్లాబాద్ మండల సీనియర్ నాయకులు అనుసూరి శ్రీనివాస్, గొడిసెల యాదగిరి గౌడ్, పెర్క రాములు, అరిగె నారాయణ , అనిల్ గుప్త, మనూర్ సాయిలు, కంది పెద్ద మల్లేష్, కొప్పుల సాయిలు, ఉల్లెంగ పర్వయ్య, ఉల్లెంగ కిష్టయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన జుక్కల్ నాయకులు

**సూర్య ప్రతినిధి పెద్ద కోడపగల్:**

శనివారం సచివాలయంలో జుక్కల్ ఎస్ సి సెల్ చైర్మన్ సౌధాగర్ అరవింద్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రివ ర్యులు ధనసరి అనసూయ (సీతక్క) గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి గారిని మర్యాదపూర్వకంగా కలిసి జుక్కల్ నియోజక వర్గ సమస్యలను తెలియచేశామని అన్నారు.